www.aksharadarbar.com
గురువారం 26, సెప్టెంబర్ 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :199 | పేజీలు : 06 | వెల : 05

బాధితులకు సత్వరమే న్యాయం అందాలి

- ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించాలి
- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా
- కమిషనరేట్ కార్యాలయంలో నేర సమీక్ష సమావేశం

02

నో పర్మిషన్ !

- ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కిన శివాని విద్యాసంస్థలు
- నగరంలో ఇష్టారాజ్యంగా బ్రాంచీల నిర్వహణ
- భీమారం, ఎర్రగట్టుగుట్ట, బాలసముద్రం, భవానీనగర్ ప్రాంతాల్లోని క్యాంపస్‌లపై గందరగోళం
- ఇంటర్ విద్యాశాఖ అధికారుల మౌనం..
- తూతూమంత్రంగా నోటీసులతో సరిపెడుతుంటడంపై అనుమానాలు
- చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల డిమాండ్

05

శివాని జూనియర్ కళాశాల విద్యా వ్యాపారం హనుమకొండలో జోరుగా కొనసాగుతున్నది. ప్రభుత్వం నుంచి మూడు బ్రాంచ్‌లకు మాత్రమే పర్మిషన్ పొంది ఏకంగా ఎనిమిది క్యాంపస్‌లను నిర్వహిస్తున్నట్లు తెలుస్తున్నది. భీమారం, ఎర్రగట్టుగుట్ట, బాలసముద్రం, భవానీనగర్ ప్రాంతాల్లో కొన్నింటిని అనధికారికంగా నడిపిస్తున్నట్లు సమాచారం. ఇంటర్ విద్యాశాఖ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా నగరంలో యథేచ్ఛగా అదనపు బ్రాంచ్‌లు ఏర్పాటు చేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎంసెట్, ఐఐటీ, జేఈఈ మెయిన్స్ తదితర కోర్సులకు అధిక ఫీజులు వసూలు చేస్తూ నాసిరకం విద్య అందిస్తున్నదంటూ విద్యార్థి సంఘాల నేతలు, తల్లిదండ్రులు మండిపడుతున్నారు. పరిమితికి మించి అడ్మిషన్లు, పర్మిషన్లు లేని బ్రాంచీలు ఉన్నాయని తెలిసినా అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడంలేదన్న ప్రశ్నలు ఉత్పన్నమవు తున్నాయి.

- అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

హౌసింగ్‌కు పూర్వ వైభవం!

ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలుకు వడివడిగా అడుగులు

- ఇప్పటికే ప్రజా పాలన కార్యక్రమం ద్వారా దరఖాస్తుల స్వీకరణ
- దసరాకు ఆవిర్భవించనున్న ఇందిరమ్మ కమిటీలు
- దరఖాస్తులను పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక చేయనున్న ఆ కమిటీలు
- ఇండ్ల నిర్మాణ పనులను పర్యవేక్షించనున్న హౌసింగ్ కార్పొరేషన్
- ఇతర శాఖల నుంచి హౌసింగ్ కార్పొరేషన్ ఉద్యోగులను వెనక్కి పంపేందుకు నిర్ణయం
- ఈ మేరకు ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ ఉత్తర్వులు జారీ
- జిల్లాకో ఈఈ, డివిజన్‌కో డీఈఈని నియమించే అవకాశం

02

ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమల్లోకి తెచ్చేందుకు ప్రభుత్వం వడివడిగా ముందుకు వెళుతుంది. ఇప్పటికే ప్రజా పాలన కార్యక్రమం ద్వారా ఇందిరమ్మ ఇండ్ల కోసం అర్హుల నుంచి దరఖాస్తులను స్వీకరించిన సర్కారు తాజాగా లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో దసరా పండుగను పురస్కరించుకొని ఇందిరమ్మ కమిటీలను వేయనున్నట్లు ప్రకటించింది. అర్హుల దరఖాస్తులను ఇందిరమ్మ కమిటీలు పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక చేస్తాయని వెల్లడించింది. ఎంపికైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పథకం నుంచి ఇండ్లను మంజూరు చేయనున్నట్లు స్పష్టం చేసింది. అయితే లబ్ధిదారులు చేపట్టే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పర్యవేక్షణ, బిల్లుల చెల్లింపు కోసం ప్రభుత్వం గృహ నిర్మాణ సంస్థ (హౌసింగ్ కార్పొరేషన్)ను సన్నద్ధం చేస్తోంది. ఈ క్రమంలో గతంలో హౌసింగ్ కార్పొరేషన్ నుంచి డిప్యూటేషన్ పై వివిధ ప్రభుత్వ శాఖలు, కార్పొరేషన్లు, ఏజెన్సీల్లోకి డిప్యూటేషన్ పై వెళ్లిన ఉద్యోగులను తిరిగి వెనక్కి పంపేందుకు నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు కూడా విడుదల చేసింది. దీంతో హౌసింగ్ కార్పొరేషన్ మళ్లీ పూర్వ వైభవాన్ని సంతరించుకోనుంది. - అక్షరదర్బార్, వరంగల్

తెల్లారక ముందే..

- కోడి కూయక ముందే తెరుచుకుంటున్న బార్ల డోర్లు
- ఉదయం 5 గంటలకే మద్యం దుకాణాలు ఓపెన్
- వైన్స్, బార్ షాప్ నిర్వాహకుల ఇష్టారాజ్యం..
- శ్రీ రామ బార్ అండ్ రెస్టారెంట్‌పై టాస్క్‌ఫోర్స్, పోలీసుల దాడులు..

04

డీల్@ రూ.20 వేలు!

- ఓవర్ లోడ్ పై అవగాహన కుదిర్చిన ఫోర్త్ పిల్లర్
- పట్టుబడిన లారీలను బహిరంగంగా సాగనంపిన వైనం
- కొందరు అధికారుల తీరుపై సర్వత్రా విమర్శలు

02

ఉమ్మడి మహదేవపూర్ ఇసుక క్వారీల నుంచి అక్రమంగా ఓవర్ లోడ్‌తో బయల్దేరిన ఇసుక లారీలను సంబంధిత అధికారులు కొందరు అడ్డుకున్నారనే సమాచారం ఫోర్త్ పిల్లర్ కు తెలిసిన విషయం విధితమే. దీంతో అర్ధరాత్రి ఆగమేఘాల మీద రెస్పాండైన ఫోర్త్ పిల్లర్ సదరు సంబంధిత అధికారులకు రాత్రికి రాత్రే డీల్ కుదిర్చిన తీరు ఔరా అనిపిస్తున్నది. ఓవర్ లోడ్ ఉందని పట్టుకున్నఇసుక లారీల్లో ఒక్కో లారీకి ఒక్కో రేటు ఫిక్స్ చేయగా అందుకు ఫిదా అయిన సంబంధిత అధికారులు వంతు పాడడం పట్ల సర్వత్రా చర్చనీయాంశమైంది. - అక్షర దర్బార్, కాటారం

కాటారంలో పెట్రోల్ బంక్ వద్ద ఎక్స్ ట్రా బకెట్ ఇసుకని లారీ నుంచి కింద పడేసిన డ్రైవర్లు

రూ.20 వేలు! డీల్@

- ఓవర్ లోడ్ పై అవగాహన కుదిర్చిన ఫోర్త్ పిల్లర్
- పట్టుబడిన లారీలను బహిరంగంగా సాగనంపిన వైనం
- కొందరు అధికారుల తీరుపై సర్వత్రా విమర్శలు

అక్షరదర్బార్, కాటారం : ఉమ్మడి మహదేవపూర్ ఇసుక క్వారీల నుంచి అక్రమంగా ఓవర్ లోడ్తో బయల్దేరిన ఇసుక లారీలను సంబంధిత అధికారులు కొందరు అడ్డుకున్నారనే సమాచారం ఫోర్త్ పిల్లర్ కు తెలిసిన విషయం విధితమే. దీంతో అర్ధరాత్రి ఆగమేఘాల మీద రెస్పాండైన ఫోర్త్ పిల్లర్ సదరు సంబంధిత అధికారులకు రాత్రికి రాత్రే డీల్ కుదిర్చిన తీరు ఔరా అనిపిస్తున్నది. ఓవర్ లోడ్ ఉందని పట్టుకున్న ఇసుక లారీల్లో ఒక్కో లారీకి ఒక్కో రేటు ఫిక్స్ చేయగా అందుకు ఫిదా అయిన సంబంధిత అధికారులు వంతు పాడడం పట్ల సర్వత్రా చర్చనీయాంశమైంది. మంగళవారం అర్ధరాత్రి సమయంలోనే పట్టుబడ్డ ఇసుక లారీలను అప్పటికప్పుడూ వేబ్రిడ్జి కాంటాకు తూకం వేయాల్సి ఉండగా పరోక్షమైన సమయమిచ్చి తమ విధులను నామ మాత్రంగానే నిర్వర్తించారనే టాక్ వినిపిస్తోంది. దీంతో అప్రమత్తమైన ఇసుక లారీల డ్రైవర్లు తమ లారీల్లోని ఎక్స్ ట్రా బకెట్ ఇసుకనంతా కాటారంలోని పెట్రోల్ బంక్ ల వద్ద అన్లోడ్ చేసి కాంటాకు వెళ్తుండగా పక్కనున్న సంబంధిత అధికారులు చూస్తూ మిన్నకుండిపోవడం గమనార్హం. ఇంతలా బరితెగిస్తూ ఓవర్ లోడ్ తో పట్టుబడిన ఇసుక లారీలనే మెయింటేన్ చేస్తున్న ఫోర్త్ పిల్లర్ ధన బలంపై ఆసక్తికర చర్చ జరుగుతుండగా చోద్యం చూస్తూ ఉన్న వ్యవస్థ తీరు విమర్శలకు తావిస్తోంది.

లారీకి రూ.20వేలు

కాటారంలో పట్టుబడ్డ ఓవర్ లోడ్ ఇసుక లారీల్లో ఒక్కో లారీని కేసు లేకుండా వదిలి పెట్టేందుకు రూ.20వేల చొప్పున డీల్ కుదిరినట్లు సమాచారం. ఓవర్ లోడ్ కారణంగా లారీలపై కేసులు నమోదైతే తమ వ్యాపారం దెబ్బతింటుందనుకున్న ఓనర్లు ఒక డీల్ కు వచ్చినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా పట్టుబడిన లారీల్లో బడా బాబులకు చెందిన రెండు లారీలు ఉండడంతో ఎంతైనా పర్లేదు మాకు వేరే బిజినెస్ లు ఉన్నాయని, వెంటనే లారీలను పంపియాలని సంబంధిత అధికారులతో లైన్లోకి వచ్చి రేటు మాట్లాడినట్లు ప్రచారం జరుగుతోంది. వారిచ్చిన బంపర్ ఆఫర్ రేట్ కు ఫిదా అయిన సదరు సంబంధిత అధికారులు రెండు లారీలను పంపించినట్లయితే అనుమానాలు వ్యక్తమవుతాయని పాసింగ్ కోసం కాంటాను వినియోగించుకుని బడాబాబుల పట్ల తమ విధేయతను చాటుకున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో రెండు లారీల ఓనర్స్ రూ.40 వేలు సమర్పించుకోగా ఓవర్ లోడ్ ఇసుకతో పట్టుబడిన ఇతర లారీలు సేఫ్ గా వెళ్లే విషయంలోనూ ఇదే జరిగి ఉంటుందని వినపడుతుంది. మరీ ఇంత ఓపెన్ గా కొనసాగతున్న అక్రమ ఇసుక దందాకు అధికారులు కొందరు వంతు పాడుతున్న తీరును చూసి ముక్కున వేలేసుకుంటున్న జనం అంతా వెంకటేశ్వరుడి లీలలంటూ మిన్నకుండిపోతున్నారు.

నేర సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న సీపీ

బాధితులకు సత్వరమే న్యాయం అందాలి

వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా

అక్షరదర్బార్, హన్మకొండ: పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు సత్వరమే న్యాయం అందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులను ఆదేశించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అధ్వర్యంలో నేర సమీక్షా సమావేశాన్ని గురువారం కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... కేసుల దర్యాప్తులో అధికారులు ప్రస్తుతం అందుబాటులో వున్న టెక్నాలజీతో పాటు, శాస్త్రీయ పద్ధతిను అనుసరించాలన్నారు. అలాగే కేసు నమోదైన వారం రోజుల్లో దర్యాప్తు పూర్తి చేయాలని. స్టేషన్ అధికారులు ప్రతి రోజు గంట పాటు పెండింగ్ కేసులపై సమీక్ష జరపాలన్నారు. సమావేశంలో డీసీపీలు షేక్ సలీమా, రాజమహేంద్ర నాయక్, రవీందర్, అదనపు డీసీపీలు సంజీవ్, సురేష్‌కుమార్, ఏసీపీలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్సైలు పాల్గొన్నారు.

హౌసింగ్ కు పూర్వ వైభవం!

- ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలుకు వడివడిగా అడుగులు
- ఇప్పటికే ప్రజా పాలన కార్యక్రమం ద్వారా దరఖాస్తుల స్వీకరణ
- దసరాకు ఆవిర్భవించనున్న ఇందిరమ్మ కమిటీలు
- ఇండ్ల నిర్మాణ పనులను పర్యవేక్షించనున్న హౌసింగ్ కార్పొరేషన్
- ఇతర శాఖల నుంచి హౌసింగ్ కార్పొరేషన్ ఉద్యోగుల వెనక్కి పంపేందుకు నిర్ణయం
  - ఈ మేరకు ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ ఉత్తర్వులు జారీ
- జిల్లాకో ఈఈ, డివిజన్ కో డీఈఈని నియమించే అవకాశం

అక్షరదర్బార్, వరంగల్: ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమల్లోకి తెచ్చేందుకు ప్రభుత్వం వడివడిగా ముందుకు వెళుతుంది. ఇప్పటికే ప్రజా పాలన కార్యక్రమం ద్వారా ఇందిరమ్మ ఇండ్ల కోసం అర్హుల నుంచి దరఖాస్తులను స్వీకరించిన సర్కారు తాజాగా లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో దసరా పండుగను పురస్కరించుకొని ఇందిరమ్మ కమిటీలను వేయనున్నట్లు ప్రకటించింది. అర్హుల దరఖాస్తులను ఇందిరమ్మ కమిటీలు పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక చేస్తాయని వెల్లడించింది. ఎంపికైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పథకం నుంచి ఇండ్లను మంజూరు చేయనున్నట్లు స్పష్టం చేసింది. అయితే లబ్ధిదారులు చేపట్టే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పర్యవేక్షణ, బిల్లుల చెల్లింపు కోసం ప్రభుత్వం గృహ నిర్మాణ సంస్థ (హౌసింగ్ కార్పొరేషన్)ను సన్నద్ధం చేస్తోంది. ఈ క్రమంలో గతంలో హౌసింగ్ కార్పొరేషన్ నుంచి డిప్యూటేషన్ పై వివిధ ప్రభుత్వ శాఖలు, కార్పొరేషన్లు, ఏజెన్సీల్లోకి డిప్యూటేషన్ పై వెళ్లిన ఉద్యోగులను తిరిగి వెనక్కి పంపేందుకు నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు కూడా విడుదల చేసింది. దీంతో హౌసింగ్ కార్పొరేషన్ మళ్లీ పూర్వ వైభవాన్ని సంతరించుకోనుంది.

ఆ ఉద్యోగులు వెనక్కి

గతంలో హౌసింగ్ కార్పొరేషన్ లో పనిచేసిన ఇంజనీర్లతో పాటు ఇతర ఉద్యోగులు, సిబ్బందిని గత బీఆర్ ఎస్ ప్రభుత్వం డిప్యూటేషన్ పై వివిధ ప్రభుత్వ శాఖలు, కార్పొరేషన్లు, ఏజెన్సీల్లో నియమించింది. ఈ నేపథ్యంలో డబుల్ బెడ్ రూమ్ ల నిర్మాణం వంటి పనులను కూడా ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, ఇతర ఇంజనీరింగ్ విభాగాలకు అప్పగించింది. ఫలితంగా హౌసింగ్ కార్పొరేషన్ ఉనికిని కోల్పోయి నామమాత్రంగా ఉండిపోయింది. ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమాన్ని హౌసింగ్ కార్పొరేషన్ ద్వారా అమలు చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో డిప్యూటేషన్ పై వివిధ ప్రభుత్వ శాఖలు, కార్పొరేషన్లు, ఏజెన్సీల్లో పనిచేస్తున్న హౌసింగ్ కార్పొరేషన్ ఉద్యోగులు, సిబ్బందిని తిరిగి హౌసింగ్ కార్పొరేషన్ కు పంపించేందుకు సిద్ధమైంది. ఈ మేరకు వివిధ ప్రభుత్వ శాఖలు, కార్పొరేషన్లు, ఏజెన్సీల్లో విధులు నిర్వహిస్తున్న హౌసింగ్ కార్పొరేషన్ కు చెందిన 237 మంది రెగ్యులర్ ఉద్యోగులు, ఐదుగురు ఎన్ఎంఆర్ లు తిరిగి హౌసింగ్ కార్పొరేషన్ కు వెళ్లిపోవడానికి గురువారం ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా ఉత్తర్వులు విడుదల చేశారు. ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, పబ్లిక్ హెల్త్, మున్సిపల్ ఇంజనీర్ విభాగం, సిడిఎంఏ, పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్, దేవాదాయ, మార్కెటింగ్, ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్, వీకర్ సెక్షన్ హౌసింగ్ ప్రోగ్రాం, ఫిషరీస్, వెటర్నరీ, అసెంబ్లీ, సెక్రటరీయెట్ తదితర శాఖలతో పాటు జిహెచ్ఎంసి, హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై, ఎస్సీ కోపరేటివ్ డెవలప్మెంట్, బేవరేజెస్ కార్పొరేషన్, హౌసింగ్ బోర్డ్, ఎనర్జీ డెవలప్మెంట్, ఖాది, విలేజ్ ఇండస్ట్రీస్, సివిల్ సప్లై కార్పొరేషన్, మెడికల్ సర్వీస్ అండ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్, హైదరాబాద్ రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్, కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ, మెప్మా, హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ తదితర సంస్థల్లో పనిచేస్తున్న హౌసింగ్ కార్పొరేషన్ రెగ్యులర్ ఉద్యోగులు 237 మంది, ఐదుగురు ఎన్ఎంఆర్ లు ఇకనుంచి తమ మాతృ సంస్థ హౌసింగ్ కార్పొరేషన్ లో తిరిగి విధులు నిర్వహించనున్నారు. ఆయా జిల్లాకు చేరుకునే ఈ ఉద్యోగులను కలెక్టర్లు అవసరానికి అనుగుణంగా ఆయా జిల్లాలో నియమించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం అమలుకు కోసం ఆయా జిల్లాలో హౌసింగ్ కార్పొరేషన్ నుంచి ఒక కార్య నిర్వాహక ఇంజనీర్(ఈఈ), రెవెన్యూ డివిజన్ కు ఒక డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (డీఈఈ)ని, మండలాల్లో ఏఈలను నియమించాలనే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్లు తెలిసింది.

నియోజకవర్గానికి 3500

అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పక్కా గృహాలు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకం ద్వారా సొంత జాగా ఉండి ఇల్లు నిర్మించుకోలేని వారికి రూ.5 లక్షలు, స్థలం లేని అర్హులకు ప్రభుత్వ స్థలం కేటాయించడంతోపాటు రూ.5 లక్షలు అందజేయనున్నట్లు ప్రకటించింది. ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం ద్వారా తొలి విడత రాష్ట్రంలో ప్రతి శాసనసభ నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇండ్లు నిర్మించేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేందుకు అర్హుల నుంచి కొద్ది నెలల క్రితం ప్రజా పాలన కార్యక్రమాల ద్వారా దరఖాస్తులను స్వీకరించింది. వీటిని పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు దసరాకు ఇందిరమ్మ కమిటీలను వేయనున్నట్లు కొద్ది రోజుల క్రితం ప్రకటించింది. ఈ కమిటీలు ప్రజా పాలన కార్యక్రమం ద్వారా అర్హుల నుంచి ప్రభుత్వం తీసుకున్న దరఖాస్తులను పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక చేయనున్నాయి. ఇల్లు మంజూరైన లబ్ధిదారులు వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించే దిశగా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుంది. ఈ క్రమంలో ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమాన్ని పూర్తిగా హౌసింగ్ కార్పొరేషన్ ద్వారా అమలు చేయడానికి నిర్ణయించింది. దీంతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పర్యవేక్షణ, లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులను హౌసింగ్ కార్పొరేషన్ అధికారులు నిర్వహించనున్నారు.

గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

దుగ్గొండి ఎంపీడీవో లెక్కల అరుంధతి

అక్షర దర్బార్, దుగ్గొండి : పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యంగా ఉండాలంటే గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలని దుగ్గొండి ఎంపీడీవో లెక్కల అరుంధతి అన్నారు. గురువారం మండలంలోని రేకంపల్లి అంగన్వాడీ సెంటర్లో ఘనంగా పోషక మాసం దినోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు సామూహిక సీమంతాలు నిర్వహించి బాలింతలకు పౌష్టికాహారం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన ఐసీడీఎస్ సూపర్వైజర్ జయరాణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీడీవో మాట్లాడారు. మహిళలు, బాలింతలు, గర్భిణీలు, చిన్నారులు తీసుకోవాల్సిన పౌష్టికాహారంపై అంగన్వాడీ టీచర్లు గ్రామాల్లో అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీవో శ్రీధర్ గౌడ్, వైద్యాధికారిణి దుర్గారాణి, సంధ్య, పంచాయతీ కార్యదర్శి అశోక్ రెడ్డి, అంగన్వాడీ టీచర్ ఇసంపల్లి స్వరూప. చల్లా అరుణ పాల్గొన్నారు.

రేఖంపల్లిలో సామూహిక సీమంతం చేస్తున్న ఎంపీడీవో, ప్రతిజ్ఞ చేస్తున్న గ్రామస్తులు

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఎంపీడీఓ లెక్కల అరుంధతి అన్నారు. గురువారం మండలంలోని రేఖంపల్లి గ్రామంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో కలిసి మానవ హారం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎంపీవో శ్రీధర్ గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆర్డీవోకు వినతిపత్రం ఇస్తున్న విద్యార్థి సంఘం నాయకులు

సర్టిఫికెట్ జారీలో అధికారుల అలసత్వం

ఆర్డీవోకు వినతిపత్రం ఇచ్చిన విద్యార్థి నాయకులు

అక్షర దర్బార్, పరకాల : విద్యార్థులకు అవసరమైన కులం, ఆదాయం, నివాసం, గ్యాప్ సర్టిఫికెట్ల కోసం పరకాల మీసేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకుంటే, తహసీల్దార్ కార్యాలయం నుంచి వాటిని పరిశీలించి సకాలంలో జారీ చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని, వెంటనే సదరు అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ భారత విద్యార్థి ఫెడరేషన్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పరకాల రెవెన్యూ అధికారి డాక్టర్ కే.నారాయణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్ మాట్లాడుతూ.. పరకాల తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది సకాలంలో సర్టిఫికెట్లు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, రోజుల తరబడి ఆఫీసు చుట్టు తిప్పించుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యత లేకుండా ప్రవర్తిస్తున్న కార్యాలయ సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ హేమంత్, నాయకులు సాయి తేజ, యశ్వంత్, అన్వేష్, అఖిల్, రాకేష్ పాల్గొన్నారు.

సిబ్బందికి సేఫ్టీ కిట్స్ అందజేస్తున్న డీఎల్పీవో, ఎంపీడీవో

పంచాయతీ సిబ్బందికి సేఫ్టీ కిట్స్ పంపిణీ

అక్షర దర్బార్ మల్హర్ : తాడిచర్ల గ్రామపంచాయతీ పరిధిలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా తాడిచర్ల పంచాయతీ సిబ్బందికి సేఫ్టీ కిట్స్ ను డీఎల్పీవో వీరభద్రయ్య, ఎంపీడీవో శ్యాంసుందర్ గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీఎల్పీవో మాట్లాడుతూ.. పంచాయతీల్లో పారిశుద్ధ సిబ్బందికి ప్రతినెలా సేఫ్టీ కిట్స్ పంపిణీ చేయాలని కోరారు. కార్యక్రమంలో తాడిచెర్ల పంచాయతీ కార్యదర్శి రాజు యాదవ్, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

విలువలతో కూడిన విద్యనభ్యసించాలి

అక్షర దర్బార్, నర్సంపేట : విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని యోగా గురువు సదానంద బాపూజీ, మోటివేషనల్ స్పీకర్ బొప్పరాతి వేణుగోపాల్ అన్నారు. గురువారం మహేశ్వరం ప్రభుత్వం పాఠశాలలో ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పర్సనాలిటీ డెవలప్మెంట్, మోటివేషన్ క్లాస్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు నేటి పోటీ ప్రపంచంలో ఒత్తిడిని జయించి, విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని పట్టుదల, చక్కటి లక్ష్యాన్ని ఏర్పరచుకొని, ఏకాగ్రతతో చదువు కోవాలని, సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో హెచ్ఎం స్వరూప, ఉపాధ్యాయులు అర్జున్ సాగర్, వేణుబాబు, సీతారామాచార్యులు, శ్రీలత, రాజేశ్వరి, రమేష్, రేఖ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బొప్పరాతి వేణుగోపాల్

నేడు డయల్ యువర్ డీఎం

అక్షర దర్బార్, వరంగల్ : డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని ఈనెల 27న నిర్వహిస్తున్నట్లు హనుమకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ భూక్యా ధరంసింగ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తమ డిపో పరిధిలోని జమ్మికుంట, ధర్మసాగర్, వేలేరు, ఐనవోలు, పర్వతగిరి, సంగెం, ఖిలావరంగల్, హనుమకొండ హసన్ పర్తి, కమలాపూర్, వరంగల్, హనుమకొండ, కాజీపేట మండలాల పరిధిలోని గ్రామాల ప్రజలు డిపో అభివృద్ధికి, వారి సౌకర్యవంతమైన ప్రయాణం కొరకు తగు సూచనలను, సలహాలను అందించాలని కోరారు. ఇందుకొరకు శుక్రవారం సాయంత్రం 4నుంచి 5 గంటల మధ్య 9959226 049కు ఫోన్ చేయాలని డీఎం కోరారు.

వినతిపత్రం అందజేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

గురుకుల కళాశాలలో పేరెంట్స్ కమిటీ సమావేశం నిర్వహించాలి

- విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్...

అక్షర దర్బార్,కేసముద్రం : కేసముద్రం గిరిజన గురుకుల కళాశాలలో విద్యార్థినుల సమస్యలపై విద్యార్థుల తల్లిదండ్రులు సోషల్ మీడియా వేదికగా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తే సమస్యలు పరిష్కరించాల్సిన అధికారులు అవేమీ పట్టించుకోకుండా తిరిగి వారిపైనే ఆరోపణలు చేయడం సమంజసం కాదని పేరెంట్స్ కమిటీ చైర్మన్ బొట్టు రమేష్ అన్నారు. గురువారం మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి ఆర్సీవో హరిసింగ్ తో వారు ఫోన్లో మాట్లాడి సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా చైర్మన్ బొట్టు రమేష్ మాట్లాడుతూ.. కళాశాలలో విద్యార్థుల బాగోగులను పట్టించుకోకుండా గాలికి వదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలలో కుక్కలు స్వైరవిహారం చేస్తుంటే విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారని, గురుకులంలో నెలకొన్న సమస్యలను ప్రిన్సిపాల్ పట్టించుకోకపోవడం వల్లే సోషల్ మీడియా వేదికగా ముందుకు వచ్చామని స్పష్టం చేశారు. ఇప్పటికైనా గురుకులంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి, విద్యార్థులకు ఉన్నతవిద్యను బోధించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు.

మాట్లాడుతున్న ఎస్పీ కిరణ్ ఖరే, హాజరైన అధికారులు

నేరాలను నియంత్రించాలి

పోలీసులు విధుల్లో అప్రమత్తంగా ఉండాలి

భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

అక్షరదర్బార్, భూపాలపల్లి : నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీస్ స్టేషన్లవారీగా నమోదైన కేసులు, దర్యాప్తు జరిగిన విధానం, చార్జీషీట్లు దాఖలు, కోర్టులో కేసులు ఏ దశలో ఉన్నాయన్న అంశాలపై ఎస్పీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెండింగ్లో ఉన్న కేసులను పరిష్కరించేందుకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ... పోలీసు అధికారులు అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని అన్నారు. సమాజంలో పదే పదే శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారితో పాటు, ప్రజలను మోసం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో డ్రగ్స్, సైబర్ నేరాల నియంత్రణకు గట్టి చర్యలు తీసుకోవాలని, గంజాయి రవాణా, విక్రయాలపై నిఘా ఉంచాలన్నారు. అలాగే ప్రజల భాగస్వామ్యంతో సీసీ కెమెరాలను పెద్దఎత్తున ఏర్పాటు చేయాలని, సీసీ కెమెరాల ఆవశ్యకత పట్ల పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఓఎస్డీ బోనాల కిషన్, భూపాలపల్లి, కాటారం, వర్టికల్ డీఎస్పీలు, సంపత్ రావు, రాం మోహన్ రెడ్డి, నారాయణ నాయక్, జిల్లా పరిధిలోని ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు పాల్గొన్నారు.

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

- కోడి కూయక ముందే తెరుచుకుంటున్న బార్ల డోర్లు
- ఉదయం 5 గంటలకే మద్యం దుకాణాలు ఓపెన్
- వైన్స్, బార్ షాప్ నిర్వాహకుల ఇష్టారాజ్యం..
- నగరంలో యథేచ్ఛగా మద్యం విక్రయాలు
- శ్రీ రామ బార్ అండ్ రెస్టారెంట్‌పై టాస్క్‌ఫోర్స్, పోలీసుల దాడులు..
- రూ. 3,890 విలువ గల మద్యం, రూ. 3,650 నగదు స్వాధీనం..
- నిర్వాహకులపై కేసు

తెల్లారక ముందే..!

అక్షరదర్బార్, హన్మకొండ: కోడి కూయక ముందే.. తెల్లవారక ముందే బార్ల డోర్లు తెరుచుకుంటున్నాయి. వైన్స్ షాప్, బార్ల యజమానులు ధనార్జనే ధ్యేయంగా అడ్డగోలుగా అమ్మకాలు సాగిస్తున్నారు. ఉదయం 5 గంటలకే మద్యం దుకాణాలను గుట్టుచప్పుడు కాకుండా తెరిచి తమ వ్యాపారాన్ని మూడు పువ్వులు.. ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారు. ఉదయం 10 నుంచి రాత్రి 10 వరకే (వైన్స్).. 11 గంటల (బార్లు) వరకు విక్రయాలు జరపాలనే ప్రభుత్వ నిబంధనను తుంగలో తొక్కి యథేచ్ఛగా మద్యం విక్రయిస్తున్నారు. ముఖ్యంగా ట్రైసిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో మద్యం దుకాణాలు తెల్లవార్లు నిరాటంకంగా తెరిచే ఉంటున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. మామూళ్ల మత్తులో ఆబ్కారీ అధికారులు జోగుతుండటంతో యజమానులు సమయపాలన గాలికొదిలేశారు. సమయం, సందర్భంతో పనిలేకుండా.. ఎక్కడపడితే అక్కడ, ఎప్పుడు పడితే అప్పుడే దొరుకుతుండటంతో చాలామంది మద్యానికి బానిసలవుతున్నారన్న వాదన వినిపిస్తోంది. అంతేగాక 21 ఏళ్లలోపు వారికి మద్యం అమ్మొద్దని, మద్యం సీసాలపై ఉన్న ఎమ్మార్పీ కంటే అధిక ధరకు విక్రయించొద్దన్న రూల్స్ పాటించేవారే లేకపోవడం గమనార్హం.

బార్ షాపులపై టాస్క్ ఫోర్స్ దాడులు

వరంగల్ నగర పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్, హన్మకొండ పోలీసులు బార్ షాపులపై దాడులు నిర్వహించారు. హన్మకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని డబ్బాలు జంక్షన్ వద్ద గల శ్రీ రామ బార్ అండ్ రెస్టారెంట్ నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా ఉదయం 5:30 గంటలకే తెరిచి విచ్చలవిడిగా మద్యం విక్రయాలు చేస్తుండటంతో బార్ షాపుపై దాడి చేశారు. కౌంటర్ పై ఉన్న మాచర్ల శ్రీనివాస్ తోపాటు ఓనర్ అయిన రవీందర్‌పై కేసు నమోదుచేశారు. 3,890 రూపాయల విలువ గల మద్యం, కౌంటర్‌లో మద్యం విక్రయాలు చేసిన రూ. 3,650లను స్వాధీన పర్చుకున్నారు. విచారణ నిమిత్తం హన్మకొండ పోలీసులకు అప్పగించారు. ఈ దాడిలో ప్రతిభకనబర్చిన టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఎస్ రవికుమార్, ఎస్సై శరత్, టాస్క్‌ఫోర్స్ టీంని టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ అభినందించారు.

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడియం

ఉప ఎన్నికకు సిద్ధం..

బీఆర్ఎస్ కు డిపాజిట్ కూడా రాదు

స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

అక్షరదర్బార్, స్టేషన్ ఘన్‌పూర్ : స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంచలన వ్యాఖ్యలు చేశారు. స్టేషన్‌ఘనపూర్‌కు ఉప ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించిందే బీఆర్ఎస్ అని, ఏకంగా శాసనసభ పక్షాలను కలుపుకున్న చరిత్ర ఆ పార్టీదని దుయ్యబట్టారు. ఇప్పట్లో ఉప ఎన్నికలు రావని... వచ్చినా ఎదుర్కోవడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. స్టేషన్ ఘనపూర్‌లో ఎన్నికలు వస్తే... బీఆర్ఎస్‌కు డిపాజిట్లు కూడా రావని జోస్యం చెప్పారు. కోర్టులపై, ప్రజాస్వామ్యంపై తమకు గౌరవం ఉందన్నారు. వరంగల్ చరిత్రను కనుమరుగు చేసేందుకే ఉమ్మడి జిల్లాను కేసీఆర్ ఆరు ముక్కలు చేశారని.. ఇది అడిగినందుకే తనకు రెండోసారి మంత్రి పదవి ఇవ్వలేదని తెలిపారు. కేసీఆర్ కుటుంబం చేతిలో తెలంగాణ బంధి అయిందని కడియం శ్రీహరి విమర్శలు గుప్పించారు.

పరకాలలో నివాళులర్పిస్తున్న నాయకులు

నర్సంపేటలో నివాళులర్పిస్తున్న నాయకులు

తొర్రూరులో నివాళులర్పిస్తున్న రజక సంఘం నాయకులు

వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ఉద్యమించాలి

డీవైఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు గడ్డమీది బాలకృష్ణ

ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

నివాళులర్పించిన ప్రముఖులు

అక్షర దర్బార్, నర్సంపేట : వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ఉద్యమించాలని డీవైఎఫ్ఐ నర్సంపేట పట్టణ అధ్యక్షులు గడ్డమీది బాలకృష్ణ అన్నారు. గురువారం చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు డీవైఎఫ్ఐ నర్సంపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాట విల్లంబై, అలుపెరుగని ఆయుధమై, కదిలిన ధీరవనిత ఐలమ్మ అని కొనియాడారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ

అక్షర దర్బార్, భూపాలపల్లి: భూపాలపల్లి పట్టణంలోని

బస్టాండ్ దగ్గర భూపాలపల్లి రజక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ కార్యక్రమం గురువారం వైభవంగా జరిగింది. ముఖ్య అతిథిగా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రైతాంగ పోరాట యోధురాలు, ఆత్మగౌరవ ప్రతీక, వీరనారి చాకలి ఐలమ్మ అని, వారందించిన పోరాట స్ఫూర్తిని స్మరించుకోవాలని అన్నారు.

తెలంగాణ పోరాట యోధురాలు ఐలమ్మ

అక్షర దర్బార్ , పరకాల : భూమి కోసం, భుక్తి కోసం, బానిస సంకెళ్ల విముక్తి కోసం జరిగిన పోరాటంలో నిప్పు కణికగా నిలిచిన ధీశాలి వీర వనిత చాకలి ఐలమ్మ అని పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నక్క చిరంజీవి అన్నారు.

గడీల వ్యవస్థపై గళమెత్తిన వీర నారి ఐలమ్మ

తెలంగాణ తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీర నారి చాకలి ఐలమ్మ అని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బుచ్చిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ పోరాటంలో ఐలమ్మ చూపిన తెగువ అందరికీ ఆదర్శమని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చింతం రవి, నిమ్మల రమేష్, మారపెల్లి వరదరాజు, రాజేందర్, మార్కండేయ, బాసాని రవి, చిరంజీవి, రాజయ్య, భిక్షపతి, వెంకటరమణ, వీరన్న, తిరుపతి శంకరాచారి తదితరులు పాల్గొన్నారు.

ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి

అక్షర దర్బార్,తొర్రూరు: వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని రజక సంఘం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య అన్నారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా గురువారం తొర్రూరు తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో రజక సంఘం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా సారయ్య మాట్లాడుతూ..భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం జరిగిన సాయుధ పోరాటంలో దొరలు, రజాకార్లను ఎదిరించిన గొప్ప వీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో నరసింగరావు, తహసీల్దార్ శ్రీనివాస్, సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు రామలింగం, మండల అధ్యక్షుడు సోమయ్య, మండల కార్యదర్శి శేఖర్, పట్టణ అధ్యక్షుడు మధు, జిల్లా నాయకులు సైదులు, రవీందర్ పాల్గొన్నారు.

నో పర్మిషన్ !

- మూడింటికి అనుమతి.. నడిచేవి ఎనిమిది !
- ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కిన శివాని విద్యాసంస్థలు
- నగరంలో ఇష్టారాజ్యంగా బ్రాంచీల నిర్వహణ
- భీమారం, ఎర్రగట్టుగుట్ట, బాలసముద్రం, భవానీనగర్ ప్రాంతాల్లోని క్యాంపస్‌లపై గందరగోళం
- ఇంటర్ విద్యాశాఖ అధికారుల మౌనం..
- తూతూమంత్రంగా నోటీసులపై అనుమానాలు
- చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల డిమాండ్

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి : శివాని జూనియర్ కళాశాల విద్యా వ్యాపారం హనుమకొండలో జోరుగా కొనసాగుతున్నది. ప్రభుత్వం నుంచి మూడు బ్రాంచ్‌లకు మాత్రమే పర్మిషన్ పొంది ఏకంగా ఎనిమిది క్యాంపస్‌లను నిర్వహిస్తున్నట్లు తెలుస్తున్నది. భీమారం, ఎర్రగట్టుగుట్ట, బాలసముద్రం, భవానీనగర్ ప్రాంతాల్లో కొన్నింటిని అనధికారికంగా నడిపిస్తున్నట్లు సమాచారం. ఇంటర్ విద్యాశాఖ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా నగరంలో యథేచ్ఛగా అదనపు బ్రాంచ్‌లు ఏర్పాటు చేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎంసెట్, ఐఐటీ, జేఈఈ మెయిన్స్ తదితర కోర్సులకు అధిక ఫీజులు వసూలు చేస్తూ నాసిరకం విద్య అందిస్తున్నదంటూ విద్యార్థి సంఘాల నేతలు, తల్లిదండ్రులు మండిపడుతున్నారు. పరిమితికి మించి అడ్మిషన్లు, పర్మిషన్లు లేని బ్రాంచీలు ఉన్నాయని తెలిసినా అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడంలేదన్న ప్రశ్నలు ఉత్పన్నమవు తున్నాయి. విద్యా ప్రమాణాలను కాపాడాల్సిన అధికారులు తూతూమంత్రంగా నోటీసులతో సరిపెడుతుండటంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న శివానీ విద్యాసంస్థలపై ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు.

నేలమట్టం..

- చెరువులోనే బహుళ అంతస్తుల భవన నిర్మాణం
- బాంబులతో కూల్చేసిన అధికారులు
- శిథిలాలు ఎగిరిపడటంతో ఇద్దరికి గాయాలు
- సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం కుతుబ్ శాయిపేట గ్రామంలో ఘటన

అక్షరదర్బార్, హైదరాబాద్: చెరువులు, నాలాలను అక్రమించి నిర్మించిన అక్రమ నిర్మాణాలపై రేవంత్ సర్కార్ హైడ్రా పేరుతో ఉక్కు పాదం మోపుతోంది. అందులో భాగంగా హైదరాబాద్‌తోపాటు నగర శివారులోని పలు భవనాలను ఇప్పటికే హైడ్రా నేలమట్టం చేసింది. ఈక్రమంలోనే సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం మల్కాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని కుతుబ్‌శాయిపేట గ్రామంలో అక్రమ నిర్మాణాన్ని రెవెన్యూశాఖ ఉన్నతాధికారులు గుర్తించారు. కొంతమంది వ్యక్తులు చెరువులోనే నాలుగు అంతస్థుల భవనం కట్టడంతో ఈ చర్యలు తీసుకున్నారు. బాంబుల ద్వారా అక్రమ కట్టడాన్ని నేలమట్టం చేశారు. ఈ క్రమంలో భవన శిథిలాలు ఎగిరి పడటంతో ఇద్దరికి గాయాలయ్యాయి. సికింద్రాబాద్‌కు చెందిన వ్యక్తి 12 ఏండ్ల కిందట మల్కాపురం పెద్ద చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఈ భవనాన్ని నిర్మించారని గ్రామస్తులు తెలిపారు. నీళ్లలో అడుగుపెట్టకుండా లోపలికి వెళ్లడానికి కొంతదూరం నుంచే మెట్లు కట్టారు. యజమాని కుటుంబసభ్యులు వీకెండ్‌లో ఇక్కడి వచ్చి సేద తీరుతుంటారని గ్రామస్తులు వివరించారు.

పెండింగ్ జీపీ బిల్లులను వెంటనే చెల్లించాలి

అక్షర దర్బార్ నర్సంపేట : గత ప్రభుత్వం హయాంలో సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు చెల్లించిన తర్వాతనే కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని సర్పంచుల ఫోరం డివిజన్ కమిటీ నాయకులు కోరారు. నియోజకవర్గంలోని నర్సంపేట, దుగ్గొండి, చెన్నారావుపేట, ఖానాపురం, నెక్కొండ, నల్లబెల్లి ఎంపీడీవో కార్యాలయాల్లో గురువారం పంచాయతీ సర్పంచుల ఫోరం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి అనంతరం ఎంపీడీవోలకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచుల ఫోరం బాధ్యులు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడుస్తున్నా ఇంతవరకు పెండింగు బిల్లులు చెల్లించకపోవడం దారణమని అన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి పెండింగులో ఉన్న బకాయిలను చెల్లించాలని కోరారు.



దుగ్గొండి ఎంపీడీవో అరుంధతికి వినతిపత్రం ఇస్తున్న మాజీ సర్పంచులు

ధీరవనిత చాకలి ఐలమ్మ

- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి
- ఘనంగా జయంతి వేడుకలు
- న్యూశాయంపేటలోని విగ్రహానికి ప్రముఖుల నివాళి

అక్షరదర్బార్, హన్మకొండ : భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం రజాకార్లపై సాయుధ పోరు చేసి ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న చాకలి ఐలమ్మ 129వ జయంతిని పురస్కరించుకొని న్యూశాయంపేటలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి గురువారం వరంగల్ ఎంపీ కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, మేయర్ గుండు సుధారాణి, వరంగల్, హన్మకొండ జిల్లాల కలెక్టర్లు సత్య శారదా, ప్రవీణ్యతో కలిసి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం చాకలి ఐలమ్మను గౌరవిస్తూ హైదరాబాద్‌లోని కోఠి మహిళా విశ్వవిద్యాలయానికి ఆమె పేరు పెట్టిందని, ఐలమ్మ మనుమరాలు శ్వేతను తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ మెంబర్‌గా నియమించారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ మామిండ్ల రాజు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బల్దియా కార్మికులకు మెడికల్ కిట్లు..

నిత్యం మహానగర పరిశుభ్రత కోసం అహర్నిశలు శ్రమించే బల్దియా కార్మికులు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. వరంగల్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలోని ఇండోర్ స్టేడియంలో "స్వచ్ఛతాహి ఈసేవ 2024"లో భాగంగా బల్దియా ఆధ్వర్యంలో ప్రతిమ కాన్సర్ ఇన్‌స్టిట్యూట్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తనాజీ వాకాడే ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కార్మికుల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. కార్మికులకు మెడికల్ కిట్లు, మెడికల్ కార్డులను పంపిణీ చేశారు. వారితోపాటు ఎమ్మెల్యే పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, వైద్యులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.